నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | డిసెంబర్ 17, 2024 | www.navatelangana.com

పరీక్షా కేంద్రాలను ఎస్పీ పరిశీలన

నవ తెలంగాణ మహబూబ్ నగర్



గ్రూప్ -2 పరీక్షల రెండవ రోజు సందర్భంగా ప్రభుత్వ బాయ్స్ జూనియర్ కళాశాల,పాలిటెక్నిక్ కళాశాల ఎంపీఎస్ కళాశాల పరీక్షా కేంద్రాల్లో పోలీసు భద్రతా ఏర్పాట్లను జిల్లా సోమవారం పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ,ప్రశాంతమైన సజావుగా పరీక్షా నిర్వహణ జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా,పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ,పరీక్షా కేంద్రాల వద్ద ప్రజల రాకపోకలు నియంత్రణ, ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలలో ఇప్పటూర్ నవాబ్ పేట విద్యార్థుల ప్రతిభ


నవతెలంగాణ నవాబ్ పేట..



మండల పరిధిలోని ఇప్పటూర్ నవాబ్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో అదిలాబాద్ జిల్లాలో జరిగిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ఇప్పటూర్ విద్యార్థులు జశ్వంత్ యోగేష్ విశ్వతేజ లు నాలుగవ స్థానంలో బహుమతి సాధించారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం గ్రామ పెద్దలు ఆ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభను మరింత ఉన్నత స్థాయిలో మెరుగు పర్చుకోవాలని సూచించారు.

నేడు చలో అసెంబ్లీ

నవతెలంగాణ జడ్చర్ల



నేడు అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శితెలుగు సత్తయ్య అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు గ్రామ పంచాయతీ కార్మికులకు మేనిఫెస్టోలో పెట్టి కనీస వేతనం 18 వేలకు తగ్గకుండా ఇస్తామని హామీ ఇచ్చారు. అది అమలు చేయాలని హెల్త్ ఇన్సూరెన్స్ 10 లక్షలు తగ్గకుండా ఇవ్వాల న్నారు. సంవత్సరానికి రెండు చేతల డ్రస్సులు పెండింగ్ వేతనాలు పెట్టి ఖర్చు లకు 50 రూపాయలు పెన్షన్ 6000కు తగ్గకుండా ఇవ్వాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్మికులు హైదరాబాద్ చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనాలని తెలుగు సత్తయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు

అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం



నవతెలంగాణ- జడ్చర్ల

అభివృద్ధి కార్యక్రమాలు పుర చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత ప్రారంభించారు. జడ్చర్ల పురపాలికలోని 25వ వార్డు, వికాస్‌నగర్ కాలనీలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.లు 4లక్షల వ్యయంతో చేపట్టిన కాలువ నిర్మాణం పను లను పుర చైర్ పర్సన్ కోనేటి పుష్పలత స్థానిక కౌన్సిలర్ లతతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాజీ చైర్ పర్సన్,కౌన్సిలర్ లక్ష్మి,జ్యోతి, ప్రశాంత్ రెడ్డి,బుక్కామహేష్, సతీష్,నాయకులు పిట్టల మురళి, కోనేటి నరసింహులు,రాంమ్మోహన్, కాలేబ్ సార్,కృష్ణారెడ్డి, పరమటయ్య, అల్మాస్,వేమారెడ్డి, గోపాల్ నాయక్, అబ్రహార్, నర్సిములు,వసీం కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

క్షయ రైత తెలంగాణ రాష్ట్ర మార్పు శ్రీకారం

- జాతీయ ఆరోగ్య మిషన్ డాక్టర్ సరోజ్ కుమార్



నవతెలంగాణ మిడ్జిల్

క్షయ రైత తెలంగాణ రాష్ట్ర మార్పుకు ప్రభుత్వం స్వీకారం చుట్టిందని జాతీయ ఆరోగ్య మిషన్ డాక్టర్ సరోజ్ కుమార్ అన్నారు. నిక్షయ్ క్యాంపు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని రాణి పేట గ్రామంలో డబ్ల్యూహెచ్‌ఓ టీం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వందరోజుల నిక్షయ్ నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. మహబూబ్‌నగర్ జిల్లా లో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వంద రోజులపాటు క్షయ వ్యాధి నిర్ధారణ న మరియు చికిత్స శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. 200 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు మందులు మరియు భోజన పదార్థాలు మూడు కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, ఒక కేజీ మంచి నూనె, ఇతర ఆహార వస్తువులు వైద్య సిబ్బందితో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ రాజేశం, డబుల్ హెచ్ ఓ కన్సల్టెంట్ డాక్టర్ మహేష్ కన్సల్టెంట్, డాక్టర్ మల్లికార్జున్ జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ అధికారి ,జిల్లా ఉప వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ శివకాంత్ వైద్యాధికారి, టీబీ నియంత్రణ బృందం , మండల వైద్య సిబ్బంది, సూపర్వైజర్ సునంద, దేవయ్య సంపత్ కుమార్ జంగయ్య ఏఎన్ఎంలు, రాజేశ్వరి, అంజనమ్మ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


పేదలందరికీ సేవ చేయడమే లక్ష్యం

- జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి



నవ తెలంగాణ- మిడ్జిల్

క్రీస్తు శకం నుండే ఏసుక్రీస్తు పేదలందరికీ సేవ చేయడమే లక్ష్యంగా ఎన్నో ఇబ్బందులు పడ్డ పేదల కోసం ఏసుక్రీస్తు ఎన్నో సేవలు చేశారని, ఏసుక్రీస్తును ఆదర్శంగా తీసుకొని పాస్టర్లకు, వితంతులకు, వృద్ధులకు, దుస్తులు పంపిణీ చేయడం రాజా రత్నం కుటుంబం 25 సంవత్సరాల నుండి పంపించేస్తున్నారని జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి అన్నారు. మాజీ ఎంపీపీ సుదర్శన్, మిడ్జిల్ ఎంపీటీ సభ్యులు మహమ్మద్ కులీ మండల కేంద్రంలోని చర్చిలో 40 మంది పాస్టర్ కుటుంబ సభ్యులు, వితంతులకు, వృద్ధులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాజారత్నం కుటుంబం 20 సంవత్సరాల నుండి పేదలకు, క్రిస్మస్ పండుగ సందర్భంగా, ఉచితంగా ఇంత డబ్బులతో పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అభినందించారు. ఏ మతాలు అయినా ఏ కులనైన పేదలకు సేవ చేయాలనే లక్ష్యంతో పనిచేయడం ఎంతో గొప్పదామని తెలిపారు. అనంతరం 2025 క్యాలెండరును స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాస్టర్లు, మండలంలోని వివిధ గ్రామాల చెందిన పాస్టర్లు వృద్ధులు వితంతులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి చేశాం.. అప్పుల పాలయ్యాం

- తాళిబొట్లు తాకట్టు పెట్టాం
- ఇబ్బందులు పడుతున్నాం
- మమ్ములను ఆదుకోండి సీఎం
- మమ్ములను ఆదుకోకపోతే ఆత్మహత్యలే



అప్పుల పాలయ్యాము ఆదుకోండి ప్రభువు అంటూ అనేక ఇబ్బందులు పడుతున్న మాజీ సర్పంచులు .కొత్త ప్రభుత్వం కొలివెక్కి సంవత్సరం గడిచినప్పటికీ పాత సర్పంచ్ల సమస్యలు పట్టించుకోకపోవడంతో ఆత్మహత్యలు శరణామంటూ మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ- బాలానగర్

ఎమ్మెల్యేల ఆదేశాల అనుసారం అధికారుల ఒత్తిడి ప్రకారం గ్రామాలను అభివృద్ధి చేశాం అప్పుల పాలయ్యాం మమ్మలను ఆదుకోండి ముఖ్యమంత్రి బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామ పంచాయతీలలో ఐదు రైతు మీద భవనాలను నిర్మించాం. పెద్దరేవెల్లి, చిన్నరేవెల్లి,మోతీగనాపూర్. కేతిరెడ్డిపల్లి. ఉడిత్యాల 37 స్మశాన వాటికలు నిర్మించాం ఒక్క స్మశాన వాటికలో కూడా దహన సంస్కారాలు చేయలేదు ఊరికి రెండు మూడు కిలోమీటర్ల దూరంలో ప్రభుత్వ స్థలంలో నిర్మించిన స్మశానవాటికలు నిరుపయోగంగా ఉన్నాయి అండర్ డ్రైనేజీ. సీసీ రోడ్లునిర్మించాం. ప్రజా ప్రతినిధుల ఆదేశాల అనుసారం అధికారుల ఒత్తిడితో నిర్మించండి నిర్మించండి వత్తిడి చేయ డంతో అప్పులు చేసి భవనాలు నిర్మించాం నేటి వరకు బిల్లులు రాకపోవడంతో తాకట్టు పెట్టిన తాళిబొట్లు తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్నాం యంబి రికార్డులు కాకపోవడం. ఎస్‌టిఓ లో బిల్లులు పాస్ కాకపోవటంతో ఇబ్బందులు పడుతున్న సర్పంచులు తెలంగాణ ప్రభుత్వంలో గిరిజన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడంతో రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా బాలానగర్ మండల పరిధిలోని చిన్నం గుల గడ్డ తండాలో నూతన గ్రామ పంచాయతీ నిర్మించిన సర్పంచుకు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.



అసెంబ్లీలో ఫిర్యాదు చేసిన చెరువులోకి అరబిందో వ్యర్థాలు ?

- కలుషిత జలాలను అరికట్టే చర్యలు తీసుకోవాలి
- అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

నవతెలంగాణ -జడ్చర్ల

జడ్చర్ల సెజ్ లోని అరబిందో ఫార్మా కలుషిత జలాలను ముదిరెడ్డిపల్లి చెరువులోకి వదులుతోందనే విషయాన్ని తాను ఇదివరకే అసెంబ్లీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చినా ఆ కంపెనీ కలుషిత జలాలను వదలడం ఆపలేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ విషయంగా కాలుష్య మండలి చర్యలు తీసుకోవాలని కోరారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో అనిరుధ్ రెడ్డి పోలేపల్లి సెజ్ లోని అరబిందో ఫార్మా కంపెనీ ముదిరెడ్డిపల్లి చెరువులోకి కాలుష్య జలాలను వదులుతున్నందున పంటలు దెబ్బతింటున్నాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? అని వేసిన ప్రశ్నకు ముందుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమాధానం ఇస్తూ, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గతంలోనూ, ఇటీవల జరిగిన తనిఖీల్లో అరబిందో తో పాటుగా ఆమ్నెల్, ఏపిఎల్ హెల్త్ కేర్ పరిశ్రమల నుంచి ఎలాంటి వ్యర్థాలు విసర్జించడం లేదని, పరిశ్రమలు వదిలే జలాల కారణంగా భూసారానికి ఎలాంటి నష్టం జరగలేదని తేల్చడం జరిగిందని చెప్పారు. ఆ తర్వాత అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, అరబిందో పరిశ్రమ నుంచి



వర్షపు నీటితో పాటు కలుషిత జలాలను ముదిరెడ్డిపల్లి చెరువులోకి వదులుతున్న కారణంగా చెరువులో చేపలు మరణిస్తున్నాయని, పంటలు దెబ్బతింటున్నాయని, ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారనే విషయాన్ని గత జూలై 30 న జరిగిన అసెంబ్లీ సమావేశంలోనూ చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. అయితే తాను సభలో ఈ విషయాన్ని గురించి ఫిర్యాదు చేసిన తర్వాత కూడా అరబిందో పరిశ్రమ ముదిరెడ్డిపల్లి చెరువులోకి కలుషిత జలాలను వదలడం జరిగిందని, ఆగస్టు, అక్టోబర్ మాసాల్లో దీనికి సంబంధించిన వార్తలు ఆధారాలు, ఫోటోలతో సహా ప్రముఖ మీడియాలోనూ వచ్చాయని ప్రస్తావిస్తూ వాటికి సంబంధించిన క్లిప్పింగ్ లను స్పీకర్ కు చూపించారు. అయినా కాలుష్య మండలి అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోలేదని చెప్పారు. అరబిందో పరిశ్రమ నుంచి కలుషిత జలాలు చెరువులోకి వస్తున్నప్పుడు ముద్దిరెడ్డిపల్లి గ్రామస్తులు ఈ విషయం గురించి కాలుష్య మండలికి ఫిర్యాదు చేస్తే వారు వెంటనే వచ్చి ఆ విషయాన్ని పరిశీలించకుండా ఆ నీళ్లు ఆగిపోయి, ఆనవాళ్లన్నీ ఎండిపోయిన తర్వాత వచ్చారని విమర్శించారు. మరో సారి కూడా ముదిరెడ్డిపల్లి గ్రామస్తులు కాలుష్య మండలి అధికారుల వద్దకు వెళ్లి ఫిర్యాదు చేస్తే వారి ఫిర్యాదుపై చర్యలు తీసుకోకపోగా అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సలహా ఇచ్చారని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. కాలుష్య మండలి పరిశ్రమల కాలుష్యాన్ని నియంత్రించడానికి రూపొందించిన నిబంధనల్లో 90 శాతం అమలు చేసినా కలుషిత జలాల సమస్య పరిష్కారమౌతుందన్నారు. గతంలో రెడ్ కేటగిరీకి చెందిన ఒక పరిశ్రమ విషయంగా తాను కోర్టుకు వెళ్లి దాన్ని తరలించాలని కోర్టు నుంచి ఆదేశాలు తెచ్చినా వాటిని అమలు చేయలేదని పేర్కొన్నారు. అరబిందో కలుషిత జలాల విషయంగా చర్యలు తీసుకోవాలని, దాని కారణంగా నష్టపోతున్న ముదిరాజ్ బిడ్డలకు న్యాయం చేయాలని అనిరుధ్ రెడ్డి కోరారు. దీనిపై మంత్రి శ్రదర్ బాబు స్పందిస్తూ, అనిరుధ్ రెడ్డి చెప్పిన విధంగా ఆగష్టు 24, అక్టోబర్ 26న అరబిందో కలుషిత జలాలపై వచ్చిన వార్తల విషయాన్ని పరిశీలిస్తామని, ఈ విషయంగా వ్యవసాయ శాఖ నుంచి నివేదిక కోరుతామని చెప్పారు. కాలుష్య మండలి నిబంధనలు అమలు చేయడంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వాటిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వైభవంగా బలభీమాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు



- బలభీమాంజనేయ స్వామి" వారి రథోత్సవం
- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి





నవతెలంగాణ -మహబూబ్‌నగర్
ప్రాంతీయ ప్రతినిధి /మహమ్మదాబాద్

పురాతనమైన ప్రఖ్యాతిగాంచిన గొప్ప చరిత్రకలిగినటి బలభీమాంజనేయ స్వామి దేవాలయాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 6 కోట్ల రూపాయల భారీ వ్యయంతో అద్భుతమైన పూర్తి(కష్టశిల) రాతి కట్టడంగా పునర్నిర్మిస్తున్నారు. మహబూబ్ నగర్ జిల్లా,మహ్మదాబాద్ మండలం,చౌదర్పల్లి గ్రామంలో ఎంతో గొప్ప చరిత్ర కలిగిన, మహిమలు ఉన్నాయని నమ్ముతారు. ఇలాంటి పురాతనమైన ప్రఖ్యాతి గాంచిన..." బలభీమాంజనేయ స్వామి" దేవాల యంలో స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ దేవాలయాన్ని...ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్- సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తన సొంత నిధులతో...దాదాపు 6 కోట్ల రూపాయలతో భారీ వ్యయంతోపూర్తిగా (కష్టశిల) రాతి కట్టడంగా పున్ననిర్మాణం చేపట్టారు. ఈ దేవాలయంలో ప్రతి ఏటా డిసెంబర్ నెలలో వారం రోజులపాటు ఎంతో ఘనంగా జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా..సోమవారం ఉదయం తెల్లవారు జాముననిర్వహించిన రథోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమం, రథో త్సవాన్ని ప్రారంభించారు. గ్రామ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ... ఇంత గొప్పగా ఆలయ నిర్మాణాన్ని చేపట్టి దాదాపు 6 కోట్ల రూపాయల భారీ వ్యయంతో గొప్పగా ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్- సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బల భీమాంజనేయ స్వామి వారి భక్తులందరి తరుపున చుట్టూ పరిసర ప్రాంత ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. .కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సుంకిరెడ్డి కృష్ణారెడ్డి,సుంకి రెడ్డి రాజేందర్ రెడ్డి,సుంకిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి,సుంకిరెడ్డి సతీష్ రెడ్డి, బాలము కుందం,చెన్నయ్య,యాదయ్య,ఆనంద్‌యాదయ్య, తిరుపతయ్య, మహేందర్, హన్మంత్, కష్టయ్య, వెంకటయ్య, తుక్య నాయక్, రాజేందర్, పెంట్యా నాయక్, బీబ్యా నాయక్, రవీందర్, మాసయ్య, అనంతయ్య, పెంటయ్య, గ్రామప్రజా ప్రతినిధులు, పండితులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి లక్ష్యంగా ముందుకు

ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి కార్యక్రమాలే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారు. ఒక ప్రణాళికా బద్ధంగా తన వద్ద ట్రస్టు సైనికుల పర్యవేక్షణతో ఈ పనులు నిర్వహిస్తున్నారు. మనకు చూడటానికి కళ్లు లేకుండా ఏ అద్భుతాలను ఆస్వాదించలేం. అందుకు ప్రతి ఒకరికి కంటి చూపు ఉండాలన్న లక్ష్యంతో శంకర నేత్రాలయ వారి సహకారంతో సుమారు కోటి ఖర్చు చేసి కంటి అద్దాలు, శస్త్ర చికిత్సలు చేయిం చారు. ఇంకా అంబులెన్సుల సౌకర్యం, పాఠశాలలో మౌళిక వసతులు, గ్రామాలకు సీసీ రోడ్లు, ఉద్యోగ వేటలో ఉన్న వారికి ఆయా రంగాలలో శిక్షణ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారు. నిరుపేదలకు ఇండ్లు సైతం నిర్మించి ఇచ్చారు. ముఖ్యంగా ఉద్యోగాలు లేకు వీధుల్లో ఉన్న వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి శిక్షణ ఇచ్చి అభిరుచుల మేరకు ఆయా రంగాలలో వారిని స్థిర పడేలా చర్యలు తీసుకుంటున్నారు. అందుకు తగ్గట్లుగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం ఆయనకు టాస్క్ సీఓఓగా బాధ్యతలు ఇచ్చారు. తాను కోరుకున్న రంగంలో సేవ చేయడానికి ఆయన స్వదేశీ, విదేశాలలో సైతం రాణించేలా చర్యలు తీసు కుంటున్నారు. జిల్లాలో సేవలకు మారుపేరుగా ఎదుగుతున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆపద మొక్కులను తీర్చే దేవుడిగా కీర్తిస్తున్నారు.



సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు ప్రారంభం

- రాష్ట్ర స్థాయి పోటీలలో జిల్లా పేరు నిలపాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవతెలంగాణ-మహబూబ్ నగర్

గ్రామీణ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీయడానికి రాష్ట్ర ప్రభుత్వం సి.ఎం.కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.సోమవారం మహబూబ్ నగర్ పట్టణం లో స్టేడియం గ్రౌండ్ లో సి.ఎం.కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు తో పాటు క్రీడలలో పాల్గొనాలని,క్రీడలు శారీరక దారుఢ్యం తో పాటు సంపూర్ణ వ్యక్తిత్వానికి దోహదం చేస్తాయన్నారు.సి.ఎం.కప్ జిల్లా స్థాయి పోటీలలో విజేతలు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని రాణించి జిల్లాకు పేరు తీసుకురావాలని కోరారు ఈ నెల 19 వరకు జిల్లా స్థాయి పోటీలు,ఎంపిక నిర్వహిస్తున్నట్లు, ఈ నెల 20 న ఉమ్మడి జిల్లా కు సంబంధించి హ్యాండ్ బాల్, వాలీ బాల్ పోటీలు మహబూబ్ నగర్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అదే విధంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ,నెట్ బాల్ పోటీలను జిల్లాలో నిర్వహించనున్నట్లు తెలిపారు.మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ 36 క్రీడల్లో జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేద కుటుంబం లోని విద్యార్థులను ప్రోత్సహించి వారి ప్రతిభను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీసుకు వెళ్లేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోందని అన్నారు.తొలుత జిల్లా కలెక్టర్ క్రీడా పోటీలను ప్రార%శీ%భించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.మొదటి రోజు కబడ్డీ, ఖో ఖో,నెట్ బాల్, బేస్ బాల్,సాఫ్ట్ బాల్,కిక్ బాక్సింగ్, బాక్సెట్ బాల్ 8 క్రీడలలో పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముడాచైర్మన్ లక్ష్మణ్ యాదవ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్ఎస్.జి.ఎఫ్.కార్యదర్శి శాంతా బాయి,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి కురుమూర్తి గౌడ్,వైస్ ప్రెసిడెంట్ జాకీర్,నెట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విక్రమ్ కుమార్ రెడ్డి,జిల్లా కార్యదర్శి ఖాజా, రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బూట్ల పంపిణీ



నవతెలంగాణ నవాబ్ పేట..

నవాబుపేట్ మండలంలో వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి స్వంత నిధులతో బూట్లు పంపిణీ చేశారు. సోమవారం మాజీ డీసీసీ అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని కారూర్, ఇప్పటూర్, చౌటపల్లి, గోపోనిపల్లి, చెన్నారెడ్డి పల్లి.మల్లారెడ్డి పల్లి,దొడ్డిపల్లి, కుచూర్, కాకర్లపహాడ్, సిద్ధోటం,ఇప్పానిబాయి.తీగలపల్లి గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థుల మౌలిక సౌకర్యాలకు సంబంధించిన సమస్యలపై తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అందిస్తానని హామీ ఇచ్చారు.ప్రతి పాఠశాలకు వచ్చే ఏడాది నుంచి మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు శిథిలావస్థకు చేరుకున్న భవనాలను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయ బృందం రాధాకృష్ణ రాములు మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం ముదిరాజ్ భూపాల్ రెడ్డి వెంకటేష్ గౌడ్ జగన్మోహన్ రెడ్డి సురేష్ రవికిరణ్ రవిందర్ రెడ్డి శ్రీనివాస్ యాదవ్ నర్సింహులు. మాదవులు బడుగుల రవి మైనోద్దీన్ బక్క బాలయ్య నారాయణ నరెందర్ ఆశన్న సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశించినా తీరు మారని ఫిల్టర్ ఇసుక దందా



నవతెలంగాణ నవాబ్ పేట..

మండల పరిధిలోని ఇప్పటూర్ చౌటపల్లి కారూర్ వాగులో ఫిల్టర్ ఇసుక దందాపై కలెక్టర్ కీలక ఆదేశాలు జారీచేసిన పట్టించుకోకుండా తిరిగి కొనసాగుతోంది గతంలో వారిపై ఎన్నో సార్లు కేసు చేసిన బైండోవర్ చేసిన తిరిగి యథాతథంగా దందా కొనసాగుతోంది. ఈ విషయం పై ఎస్సై విక్రమ్ ను వివరణ కోరగా ఫిల్టర్ ఇసుక సరఫరా చేస్తున్న వారిని వదిలే ప్రసక్తే లేదని తమకు పట్టుబడిన వాహనాలు కేసు నమోదు చేసి బైండోవర్ చేసినవి చాలా ఉన్నాయన్నారు. ఇలా ఫిల్టర్ ఇసుక దందా జరిగితే చుట్టు పక్కల ఉన్న బోరుబావులు అడుగంటి పోతున్నాయి అని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఇకనుంచి పట్టుబడితే కేసు నమోదు: ఎస్సై విక్రమ్



ఎంతటి వారైనా విడిచే ప్రసక్తే లేదని ఎస్సై హెచ్చరించారు.గత కొన్ని రోజుల క్రితం సంబంధించిన రెవెన్యూ పోలీసు అధికారులను కలెక్టర్ ఆదేశించడంతో ఇసుక డంప్ సీజ్ చేశారు .

డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయండి



• వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి ఎమ్మెల్యే శ్రీహరి వినతి

నవతెలంగాణ-ఆత్మకూరు

మక్తల్ నియోజకవర్గ కేంద్రంతో పాటు ఆత్మకూరులోనూ డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలంటూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సిం హకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వినతిపత్రం అందజేశారు. సోమవారం అసెం బ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసి మక్తల్ నియోజవర్గంలో డయాలసిస్ సెంటర్ లేకపోవడంతో నియోజకవర్గ రోగులు డయాలసిస్ కోసం సుమారు 100 కిలోమీటర్లకు పైగా వెళ్లాల్సి వస్తుందని దీంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మక్తల్ ఆత్మకూరులో డయాలసిస్ సెంటర్లను ప్రారంభించి రోగులకు ఉపశమనం కలిగించాలని కోరారు. స్పందించిన మంత్రి వెంటనే అధికారులను పిలిపించే మక్తల్ నియోజకవర్గంలో డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు కోసం కావాల్సిన చర్యలను త్వరగా ప్రారంభించాలని ఆదేశించి, వీలైనంత త్వరగా ప్రారంభిస్తామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు.

నేడు యాసంగి సాగుపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-వీపనగండ్ల



మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం యాసంగి సాగుపై రైతు లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి డాకేశ్వర్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ శాస్త్ర వేత్తలు ఉదయం 10 గంటలకు యాసంగిలో సాగు చేయాల్సిన పంటలు, తీసుకోవాల్సిన సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. మండలంలోని రైతులు రైతు వేదికలో నిర్వహించే అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

అర్హులకే ఇండ్లు ఇవ్వాలంటూ .. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రిలే దీక్షలు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మహిళా సంఘం సభ్యులు

నవతెలంగాణ- వీపనగండ్ల

అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలంటూ మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ముందుగా సీపీఎం, మహిళా సంఘం నాయకులు బస్టాండ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రిలే నిరాహార దీక్షలను సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. గోవర్ధనగిరిలో సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి 47 మంది ఇండ్లు లేని వారిని గుర్తించినట్లు తెలిపారు. ఒక ఇంట్లో ఇద్దరు ముగ్గురు అన్నదమ్ములు వివాహాలు చేసుకొని జీవిస్తు న్నారన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. గ్రామానికి 100 ఇండ్లు మంజూరు చేయాలని రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలను గుర్తించి ఇండ్లు మంజూరు చేయాలని లేకుంటే అర్హులను సమీకరించి ఆందోళన పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు ఎండీ మహబూబ్ పాషా, మాజీ సర్పంచ్ కాంతమ్మ, సీపీఎం గ్రామ కార్యదర్శి రవిప్రసాద్, నాయకులు ఖాజా హుస్సేన్, మౌలాలి, శంకర్, కురుమయ్య, మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కవిత, మహిళా సంఘం నాయకులు రేవతమ్మ, చంద్రకళ, లక్ష్మీ వెంకటమ్మ, బాలేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలు అమలు చేయాలి

• సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్



జీపీ కార్మికులతో మాట్లాడుతున్న బొబ్బిలి నిక్సన్

నవతెలంగాణ-మదనాపురం

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మదనపురం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగే గ్రామపంచాయతీ కార్మికుల ధర్నాకు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం జీపి కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, రెండో పీఆర్సీ పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బంది నీ తీసుకురావాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం కేటగిరీల వారిగా వేతనాలను చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించి రిటర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు చెల్లించాలని, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో శ్రీను, రాజు, ఉషనయ్య దస్తగిరి, శ్రీనివాసులు, రాములు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

• సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్యనాయక్



కేతేపల్లిలో విరాళాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ- పాన్‌గల్

సీపీఎం పార్టీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ పాన్‌గల్ మండల కార్యదర్శి ఎం.బాల్యానాయక్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. సోమవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కేతేపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా బాల్యనాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పారిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేసే సీపీఎం పార్టీ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర మహాసభల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి దశల వారి పోరాటం కొనసాగిస్తామన్నారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు. అరు గ్యారెంటీలను అమలు చేసి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. లేకుంటే ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు భగత్ భీమయ్య, గ్రామ కార్యదర్శి నరేందర్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు క్రిస్టియన్ మత పెద్దలతో సమావేశం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం తరపున నిర్వహించే క్రిస్మస్ వేడుకలు, విందు కార్యక్రమ నిర్వాణపై మంగళవారం క్రిస్టియన్ మత పెద్దలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి డి.సుబ్రహ్మణ్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్డీవో కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించనున్న ఈ సమావేశానికి వనపర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల క్రిస్టియన్లు, మత పెద్దలు హాజరు కావాలని పేర్కొన్నారు.

ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్ష

• అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షల్లో రెండవ రోజు సోమవారం ఉదయం పేపర్ 3, మధ్యాహ్నం పేపర్ 4 పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. రెండు రోజులపాటు జిల్లాలో నిర్వహించిన గ్రూప్ పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మధ్యాహ్నం కొత్తకోటలోని ఉషోదయ టాలెంట్ స్కూల్‌లో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. అలాగే అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి.వెంకటేశ్వర్లు వనపర్తి పట్టణంలోని చాణక్య హైస్కూల్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లాలో ని 31 పరీక్ష కేంద్రా ల్లో మొత్తం 8,569 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా పేపర్ 3కి 4,329 మంది, నాలుగో పేపర్‌కు 4,288 మంది అభ్యర్థులు హాజరైనట్లు వారు తెలిపారు.

డీఐజీ పరిశీలన

వనపర్తి జిల్లా కేంద్రంలోని గ్రూప్-2పరీక్ష కేంద్రాలను సోమవారం జోగులాంబ జోన్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ ఎస్పీ రావుల గిరిధర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందో బస్తును పరిశీలించి ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూంకు చేరేవరకు అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. వారి వెంట డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ కృష్ణ ఉన్నారు.



వనపర్తిలోని పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు





దరఖాస్తుదారులకు ముందు రోజే సమాచారమివ్వాలి

• అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ- వనపర్తి రూరల్



ఇందిరమ్మ ఇళ్ల సర్వే గురించి దరఖాస్తు దారులకు ముందు రోజు సమాచారం ఇవ్వాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఇల్లు లేని వారు ఇందిరమ్మ ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను గ్రామాలలో, మునిసిపాలిటీలలో క్షేత్ర స్థాయి సర్వే చేస్తున్నప్పుడు దరఖాస్తుదారులకు ముందు రోజు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి అన్ని డాక్యుమెంట్లు సిద్ధంగా పెట్టుకోవాలని సూచించాలని ఆయన ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలో ఎంపీడీవోలు, ఎంపీఓలతో ఇందిరమ్మ ఇళ్ల సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సర్వేపై పలు సూచనలు చేశారు. దరఖాస్తుదారులు ప్రస్తుతం ఉన్న ఇంటి ఫోటో తీసుకోవాలని అది కాంక్రీట్ స్లాబ్ ఉందా పెంకుటిల్లు ఉందా అనేది ఫోటోలో కనిపించాలని ఆయన అన్నారు. ప్రజా పాలన ద్వారా దరఖాస్తు చేసుకునే నాటికి ఇప్పుడు ఉండేటటువంటి అద్దె ఇల్లు మారి ఉంటే ప్రస్తుతం ఉన్న ఇంటి వద్దకు వెళ్లి సర్వే చేయాలని ఆయన సూచించారు. ఒకవేళ వేరే ప్రాంతంలో వలస వెళ్లి ఉంటే ఫోన్ చేసి పిలిపించాలని ఆయన తెలిపారు. దరఖాస్తుదారునికి ఇల్లు కట్టుకోవడానికి ఖాళీ స్థలం ఉందా ఉంటే అందుకు సంబంధించిన డాక్యుమెంట్ వివరాలను తీసుకోవాలని ఆయన సూచించారు. ఎంపీడీవోలు రోజుకు ఐదు శాతం దరఖాస్తులు విధిగా పరిశీలించాలని ఆయన సూచించారు ఒక గ్రామంలో 750 కంటే ఎక్కువ దరఖాస్తులు ఉంటే అదనంగా మరో లాగిన్ తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజా పాలన ద్వారా వనపర్తి జిల్లాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కోరుతూ 142.075 మంది దరఖాస్తులు చేసుకోగా ఈ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సర్వే చేసేందుకు 390 మందికి లాగిన్ ఇవ్వడం జరిగిందని ఒక్కొక్కరు రోజుకు కనీసం 25 ఇల్లు సర్వే చేయాలని ఆయన సూచించారు. అవసరమైతే మరిన్ని లాగిన్ ఇస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో యాదయ్య, డిఎల్‌పిఓ రఘునాథ్, ఎంపీడీవోలు, ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

వేగం పెంచాలి

ఇందిరమ్మ ఇళ్ల వివరాల సేకరణలో వేగం పెంచాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల వివరాల సేకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పకడ్బందీగా సర్వే నిర్వహించడంతో పాటు సర్వే త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. గ్రామంలో 750 కన్నా ఎక్కువ ఇల్లు ఉంటే మరో లాగిన్ సృష్టించి మరొకరికి సర్వే బాధ్యతలు అప్పగించాలని ఆయన సూచించారు. పెద్దగూడెం తండాలు సర్వే పరిశీలించిన అదనపు కలెక్టర్ సాయంత్రం వనపర్తి మున్సిపాలిటీలోని బ్రహ్మంగారి వీధి కొత్తకోట మున్సిపాలిటీల్లో సర్వేను పరిశీలించారు.

ఘనంగా ఇరుముడి కార్యక్రమం



ఇరుముడితో శబరికి తరలి వెళ్తున్న అయ్యప్ప మాలధారులు

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం అయ్యప్ప స్వామి మాలధారులు ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 100 మందికిపైగా అయ్యప్ప మాలధారులు ఇరుముడి ధరించి శబరిమలకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇరుముడి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

సీసీ రోడ్ నిర్మాణానికి నిదులు మంజూరు



రోడ్డును పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

సీసీ రోడ్ నిర్మాణానికి అడిగిన వెంటనే ఎమ్మెల్యే మేఘారెడ్డి నిదులు మంజూరు చేసినట్లు పెబ్బేరు మున్సిపాలిటీ రెండో వార్డు కౌన్సిలర్ మంద అక్కమ్మ తెలిపారు. సోమవారం ఆమె వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ తదితరులతో కలిసి వార్డులో పర్యటించి సీసీ నిర్మించాల్సిన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం పెబ్బేరులో పర్యటించిన ఎమ్మెల్యేకు వార్డులో నెలకొన్న సమస్యల గురించి వివరించగా తక్షణమే అధికారులు, స్థానిక కాంగ్రెస్ నేతలను పంపించి ఎస్టిమేషన్ వేయించి పెబ్బేరు వనపర్తి మెయిన్ రోడ్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేశారని తెలిపారు. గత పది సంవత్సరాల నుండి రోడ్డు వేయాలని పాలకులకు విన్నవించినా పట్టించుకోలేదని, అడిగిన వెంటనే సీసీ రోడ్డు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు వార్డు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, గంధం రంజిత్ కుమార్, యుగంధర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పరిశీలించారు.

రేడియాలజిస్టును నియమించాలి

• ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి

నవతెలంగాణ - వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా కేంద్రంలోని మాత శిశు సంరక్షణ కేంద్రంలో రేడియాలజిస్టును ప్రభుత్వం వెంటనే నియమించాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి డిమాండ్ చేశారు. సోమవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో సీఐటీయూ కార్యాలయంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ. మాత శిశు సం రక్షణ కేంద్రంలో రేడియాలజిస్టును నియమించాలని గతంలో పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా ఇప్పటివరకు పరిష్కారం కాలేదని ఆమె అన్నారు. ఆసుపత్రిలో స్కానింగ్ సెంటర్ ఉండి కూడా రేడియాలజిస్టులు, డాక్టర్స్ లేక గర్భిణులు ప్రైవేటు స్కానింగ్ సెంటర్లకు వెళుతున్నారని, ప్రైవేటు స్కానింగ్ సెంటర్లలో భరించలేనంత ఫీజులు వసూలు చేస్తున్నారని ఆర్థిక స్తోమత లేని గర్భిణులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆసు పత్రిలో రక్త పరీక్షలకు డబ్బులు వసూలు చేయడం సరికాదన్నారు. ఆసుపత్రిలో సులబ్ కాంప్లెక్సు లో బకెట్ వేడి నీటికి రూ.40 నుండి 60 దాకా వసూలు చేస్తున్నారని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేటు దందా ఏందని ప్రశ్నిస్తే వారి నోరును నొక్కి వేస్తున్నారని, ప్రభుత్వం చొరవ తీసుకొని మూత్రశాలలు స్నానపు గదులను నిర్మించాలన్నారు. మంచినీటి డబ్బాలు కొనే పరిస్థితి కల్పిస్తున్నారని వారన్నారు. ఆసుపత్రిలోని సమస్యలు పరిష్కరించని యెడల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి ఉమా, సుశీలమ్మ, పావని, పార్వతి, సుశీల, శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బాలకృష్ణయ్యకు ఘననివాళి



నవతెలంగాణ- వనపర్తి రూరల్

బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే, స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాలకృష్ణయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్దగల బాలకృష్ణయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, పార్టీ కౌన్సిలర్లు బండారు కృష్ణయ్య, నాగన్న యాదవ్, స్టార్ రహీం, పట్టణ ఉపాధ్యక్షులు నీల స్వామి, మండల యూత్ అధ్యక్షులు చిట్యాల రాము ,వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ డానియేల్, తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

• అక్కి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ -పెబ్బేరు

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కృషి చేస్తున్నారని అందులో భాగంగా పెబ్బేరు మండలానికి ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ నుండి రూ.45 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పెబ్బేరు మండలంలోని గుమ్మడం, తోమాలపల్లి, సూగూర్, కొత్త సూగూర్, తిప్పాయిపల్లి, బున్యాదిపూర్, యాపర్ల, రంగాపూర్ గ్రామాలకు రూ.5 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయిం చారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలి పారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, రంజిత్ కుమార్, రాములు యాదవ్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా వర్ధం పర్వతాలు

నవ తెలంగాణ- అచ్చంపేట



సీపీఐ(ఎం) నాగర్ కర్నూల్ జిల్లా మూడో మహాసభలలో నూతన జిల్లా కమిటీ 22 మందితో మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా మూడవసారి తిరిగి వర్ధం పర్వతాలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఆర్ శ్రీనివాసులు, ఎల్ దేశనాయక్, గీత,బి. ఆంజనేయులు, శ్రీఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు ఎస్ మల్లేష్, ఎం శంకర్ నాయక్, ఏ నిర్మల, సి నాగరాజు ,బాలస్వామి,లక్ష్మణ్,అశోక్,పాదిలిరామయ్య ,దశరథం, నరసింహ, శివవర్మ, ఈశ్వర్,తారాసింగ్,పరశురాములు, ఏపీ మల్లయ్య, శ్రీనివాసులు ఉన్నారు.

జిల్లాలో సిమెంట్,గ్రానైట్, కాగితం పరిశ్రమలను ఏర్పాటు చేయాలి :సీపీఐ(ఎం)

నవతెలంగాణ అచ్చంపేట



జిల్లాలో సిమెంట్ గ్రానైట్ కాగితం పరిశ్రమలను ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీపీఐ(ఎం)) జిల్లా 3వ మహాసభలు డిసెంబర్ 14,15 తేదీలలో అచ్చంపేట పట్టణంలో విజయ వంతంగా ముగిశాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా సమస్యలపై 16 తీర్మానాలను ఆమోదించమన్నారు.అచ్చంపేట ,నాగర్‌కర్నూల్ జిల్లా వనపర్తి పైగా వెళ్లే విధంగా రైలు మార్గాన్ని ఏర్పాటు చేయాలని వాటిపై భవిష్యత్తులో ఉద్యమ చేస్తామన్నారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్ ,శంకర్ నాయక్ ,నాగరాజు, నిర్మల సీనియర్ నాయకులు డి రాములు, శివకుమార్ తదితరులు ఉన్నారు.

మంత్రి జూపల్లి కృష్ణారావు కి కృతజ్ఞతలు



నవతెలంగాణ- కోడేరు

మంత్రి జూపల్లి కృష్ణారావు 2018 సంవత్సరం కంటే ముందు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కొల్లాపూర్ తాలూకా అభివృద్ధిలో భాగంగా కోడేరు మండలాన్ని మరింత అభివృద్ధి చేయడానికి పూనుకున్నారు. ఆనాటి కోడేరు మండల ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు పట్టుదలతో మండలానికి సంబంధించిన అన్ని రోడ్లను డబల్ రోడ్డుగా మంజూరు చేయడం జరిగింది. 2018 ఎన్నికల్లో అనుకోని కారణాల చేత పనులు పూర్తి చేయలేక పోవడం జరిగింది. మళ్లీ 2023 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో జూపల్లి కృష్ణారావు అత్యధిక మెజార్టీతో ప్రజల ఆధారంతో గెలిచి మళ్ళీ వారు మంజూరు చేసినటు వంటి పనులను నేడు కోడేరు మండలం మాజీ ఎంపీపీ కొత్త రామారావు చేతులతో పనులు పూర్తి చేయించారు. ఈసందర్భంగా కోడేరు మండల ప్రజలు మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావుకి,మంత్రి జూపల్లి కృష్ణారావుకి కృతజ్ఞతలు తెలిపారు.

వెన్న చర్లలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెనచర్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడం కోసం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను గ్రామ కార్యదర్శి దేవ,మాజీఎంపీటీసీ రవి కుమారులు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి పేద కుటుంబాలను గుర్తించి యాప్ లో డౌన్లోడ్ చేశారు.కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు దేవరపాగా లక్ష్మీకాంతం, అవుసలీకుంట నర్సింహా, బై.లింగమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ డి. శంకర్, కారోబార్ జి భాస్కర్,గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ జి. ఎల్లయ్య,గ్రామ పెద్దలు వస్త్రాల కాసిం, ఎండి ఖాజా, ఓర్స్ చిన్న సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దేవుని తిరుమలాపూర్ గ్రామంలో కూడా ఇందిరమ్మ ఇండ్ల సర్వేను గ్రామ కార్యదర్శి కృష్ణయ్య మాజీ సర్పంచ్ బి.సత్యం ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో పొందుపరిచారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు బొల్లె విష్ణు, చంద్రయ్య, శివుడు కమ్మరి సునీత మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినిలకు నాణ్యమైన భోజనం అందించాలి

- జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

విద్యాలయాలలో చదువుతున్న విద్యార్థినిలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ అన్నారు. సోమవారం మండలం కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు . ఈసందర్భంగా విద్యాలయంలోని వంటగది, నిలువఉన్న సరుకులను, పలు రికార్డు లను పరిశీలించారు. అనంతరం డీఈఓ 10వ తరగతి గదిలో విద్యార్థులకు గణిత పాఠాలు బోధించారు. విద్యాబోధన జరుగుతున్న తీరును అడిగితెలుసుకున్నారు.కేజీబీవీలకు సరుకులు, కూరగాయలు సప్లై చేసే కాంట్రాక్టర్ నుంచి కుళ్లిన కూరగాయలను తీసుకోరాదని,నాణ్యత లేని తినుబండారాలతో వంటలు చేసి విద్యార్థులకు పెట్టకూడదని డిఇఓ సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, విద్యార్థులు అనారోగ్యానికి గురైతేవారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు.అదేవిధంగా వ్యాధులకు గురైన విద్యార్థుల వివరాలను రిజిష్టరులో నమోదు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం నుండి వచ్చిన ఉలన్ దుప్పట్లను ఆయన విద్యార్థినిలకు పంపిణీ చేశారు. విద్యార్థినిలు మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలోకి రాణించాలని ఆయన విద్యార్థినిలకు సూచించారు. ఉపాధ్యాయులు కూడా క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని ఆయన అన్నారు.డీఈఓ వెంట కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

నిరుపేదల ఆరోగ్యానికి కొండంత భరోసా సీఎంఆర్ఎఫ్ పథకం

- వైస్ చైర్ పర్సన్ మహిమూదా బేగం ఖాదర్ పాషా

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని 5 వ వార్డుకు చెందిన సునీల్ సింగ్ కి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరు అయిన రూ.60,000/- ల చెక్కును కొల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మహిమూదా బేగం ఖాదర్ పాషా అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో కొల్లాపూర్ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కొల్లాపూర్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని వారు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,వార్డు ప్రజలు తదితరులు ఉన్నారు.



కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ చట్టాలను విరమించుకోవాలి

- తెలంగాణ రైతు సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు



నవతెలంగాణ- కందనూలు

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడు వ్యవసాయ నల్ల చట్టాలను దొడ్డిదారిన తీసుకువచ్చే ప్రయత్నాలను విరమించుకోవాలని తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు డిమాండ్ చేశారు సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సంఘం కార్యాలయంలో ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ రాజ్యాంగంలో వ్యవసాయం మార్కెటింగ్ రాష్ట్రాల పరిధిలో ఉన్నాయని కేవలం పరిశోధనలు మాత్రమే కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉందని కానీ రాష్ట్రాల స్వయంప్రతిపై రైతు సంక్షేమం పేరుతో రద్దు అయిన నల్ల చట్టాల్లోని అవే అంశాలను ముసాయిదా రూపంలో విడుదల చేయటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. జీఎస్టీ తరహాలోనే ప్రత్యేక కమిటీ ద్వారా మార్కెటింగ్ సంస్కరణలు ప్రతిపాదించాలని దానికి రాష్ట్ర వ్యవసాయ మంత్రులు ప్రాతినిథ్యం వహించాలని ముసాయిదాలో కేంద్ర ప్రభుత్వం పేరుకుందని ఆయన మండి పడ్డారు. వ్యవసాయ వాణిజ్య ప్రక్రియల, ఆటోమేషన్ డిజిటలైజేషన్ చేయాలని ఫీజులు లైసెన్సులు, దేశవ్యాప్తంగా మార్కెటింగ్ వ్యవస్థల అన్నింటిని ఒకే గొడుగు కిందకు తీసుకొస్తామని ముసాయిదాలో పొందు పరచడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఆయా రాష్ట్రాల్లో ఉన్నటువంటి వాతావరణ పరిస్థితుల వల్ల పంటల సరళిని బట్టి వేర్వేరుగా ఉంటాయన్నారు. మార్కెటింగ్ వ్యవస్థను మొత్తం ఒకే గొడుగు కిందకు తీసుకురావడం సరైన విధానం కాదని ఆయన తీవ్రంగా ఖండించారు దేశవ్యాప్తంగా రైతాంగం పండించే పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి పార్లమెంట్లో చట్టం చేయాలని కొన్ని ఏళ్లుగా ఆందోళన చేస్తూ ఉన్న ప్రభుత్వ మాత్రం ఏదో రూపంలో దొడ్డిదారిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకువచ్చేందుకు కోసం ప్రయత్నం చేస్తుందని దీనిని భారత దేశ రైతాంగం తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.హర్యానా పంజాబ్ రైతులు ఢిల్లీకి పాదయాత్ర చేస్తూ ఉంటే శంభు సరిహద్దులో రైతుల శాంతి యుత పాదయాత్రను అడ్డగించి భారీ కేడ్లు పెట్టి నీటి ఫిరంగులు బాష్పాయువు గోళాలు ఉపయోగించడం కేంద్ర ప్రభుత్వం బీజేపీకి సిగ్గుచేటని శాంతియుతంగా పాద యాత్ర చేస్తున్న రైతులపై దాడులు చేయటం ఏమిటని ఆ దాడిలో కొందరు గాయపడ్డారని కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు నిర్బంధాలు ప్రయోగించిన రైతన్న సమస్యల పరి ష్కారం కోసం దేశవ్యాప్తంగా రైతు సంఘాలను కలుపుకొని రైతన్న సమస్యలు పరిష్కారం కోసం పోరాడుతామని ఆయన తెలిపారు. సమావేశంలో నాయకులు తెలంగాణ రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు వి. వెంకటేష్ నాయకులు మధు, సత్యనారాయణ పాల్గొన్నారు

రజకులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి కోట్ర నవీన్ కుమార్



నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

రజక కులస్తులకు నూతన రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని రజక వృత్తుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్ర నవీన్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో మండల రజక వృత్తిదారుల సంఘం మహాసభను మండల రజక వృత్తిదారుల ఉపాధ్యక్షుడు ఇంద్రకంటి బాలస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా రజక వృత్తిదారుల సంఘం ప్రధాన కార్యదర్శి కొట్ర నవీన్ కుమార్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వర్, మండల సిపిఎం కార్యదర్శి దశరథం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొట్ర నవీన్ కుమార్ మాట్లాడుతూ అర్హులైన రజకులకు ఇండ్ల స్థలాలు ఇండ్లను ప్రభుత్వం కట్టించాలని, గ్రామాలలో దోబి గార్డులను ఏర్పాటు చేయాలని, బీమా సౌకర్యం కల్పించాలని, రజకులు గ్రామాలలో గ్రామ సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా సిఐటియు సహాయ కార్యదర్శి డి ఈశ్వర్ మాట్లాడుతూ రజకులకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు ఇవ్వాలని, రజకులంతా ఐక్యమత్యంగా ఉంటూ సంఘటితంగా సంఘాలను ఏర్పాటు చేసుకొని వారి హక్కుల కోసం పోరాటాలు చేసేందుకు సిద్ధం కావాలని సంఘాలు ఏర్పడితే కానీ సమస్యలు పరిష్కారం కావని అందుకోసం ప్రతి గ్రామంలో సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రజక వృత్తిదారులు ఇంద్రకంటి బాలస్వామి, ఇంద్రకంటి ఆంజనేయులు, కోడేరు మండల అధ్యక్షుడు రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మండల రజక వృత్తిదారుల సంఘం ఏకగ్రీవ ఎన్నిక

మండల రజక వృత్తిదారుల సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు ఆయన తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా ఇంద్రకంటి అలీ అక్బర్, అధ్యక్షుడిగా సుంకరి గోపాల్, ప్రధాన కార్యదర్శిగా ఇంద్రకంటి బాలస్వామి. ముఖ్య సలహాదారునిగా పెద్దాపురం శాలిస్వర్, ఉపాధ్యక్షులుగా యాస రామ చంద్రయ్య, మొగలి నాగరాజు, ఆంజనేయులు సహాయ కార్య దర్శిగా టి కృష్ణయ్య మల్లేష్ ఆంజనేయులను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో కోడేరు మండల అధ్యక్షులు దాసరాజుల రవి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



తక్షణమే దళిత బంధు విడుదల చేయాలి



నవతెలంగాణ- కొల్లాపూర్

అక్రమ అరెస్టులు ఉద్యమాన్ని ఆపలేవు బీఆర్ఎస్ వి జిల్లా నాయకుడు డి శేఖర్ తక్షణమే దళిత బంధు డబ్బులు విడుదల చేయాలి. సోమవారం తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్న సందర్భంగా ఉదయం 6 గంటలకు పోలీసులు ఊరిలోకి వచ్చి అక్రమ అరెస్టు చేయడం జరిగిందని అన్నారు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దళిత బంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ అక్రమ అరెస్టులను అదిరే పరిస్థితి లేదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ విద్యార్థి సంఘం8 పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

బాధితుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ పెంట్లవెల్లి

మండలంలోని డబ్బా వెంకట స్వామి గుండె సంబంధిత జబ్బుతో బాధపడుతున్న విషయం తెలుసుకొని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సోమవారం నాడు వారిని పరామర్శించి వాళ్ళ కుటుంబ సభ్యులకు భరోసాని ఇచ్చారు. తమకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎటువంటి సహాయం కావాలన్నా తమకు తెలియజేయాలని వారు తెలిపారు. అనంతరం రైస్ మిల్లు ప్రారంభోత్సవంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌యస్ మండల అధ్యక్షులు పోతుల వెంకటేశులు, మాజీ జెడ్పిటిసి చిట్టెమ్మ సురేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ ఉమామహేశ్వరి రాజేష్, గోవురాజు, సుమన్, మల్లేశ్వర మాజీ ఎంపీటీసీ నరసింహ పాల్గొన్నారు.



ఐకేపీ సిబ్బంది దళారులతో కుమ్మక్కు: బీఆర్ఎస్

- షరతులు లేకుండా వరి ధాన్యం కొనాలి
- తేమ పేరుతో ఎదురుచూస్తున్నాం: రైతులు



నవతెలంగాణ - బల్మూరు

మండల కేంద్రంలో రైతు వేదిక ఎదురుగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఐకెపి సిబ్బంది, దళారులతో కుమ్మక్కు అయ్యారని స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. సోమవారం కొనుగోలు కేంద్రం వద్ద విలేకరులతో మాట్లాడుతూ గత 20 రోజులుగా రైతుల నుండి వారి ధాన్యం కొనుగోలు చేయడం లేదని.. కొనుగోలు కేంద్రం ప్రారంభించి నెల రోజులు దాటిన నేటికి ఒక్క లోడు ధాన్యం కూడా కొనుగోలు చేయలేదని అన్నారు.

రైతులు చేసేది లేక దళా రులకు అమ్ముకుంటున్నారని, ఆలస్యం చేయడంతోనే రైతులకు ఈ పరిస్థితి నెలకొన్నదని అన్నారు. దళారులు వ్యాపారులతో ఐకెపి వారు కుమ్మక్కు అయ్యి కొనుగోలు కేంద్రానికి వచ్చిన వడ్లను రాత్రిపూట దళారులకు అప్పజెప్పున్నారని ఆరోపించారు. షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వాతా వరణం కారణంగా తేమశాతం ఎక్కువగా ఉందని అందుకే కొనలేక పోతున్నామని ఐకెపి కొనుగోలు దారులు తెలిపారు. తేమ పేరుతో రోజుల తరబడి వారి కొనుగోలు కేంద్రంలో ఎదురు చూస్తున్నామని ధాన్యం శుభ్రం చేయాలని తేమ ఉందని చెప్తున్నారని రైతులు వాపోయారు. సంబ ంధిత అధికారులు స్పందించి వారి ధాన్యం కొనుగోలు చేపట్టాలని లేదంటే దళారులను ఆశ్రయించాల్సి వస్తుందని రైతులు విచారం వ్యక్తం చేశారు.

ఆశాలకు రూ.18 వేలు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలి: సీఐటీయూ



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్

నవ తెలంగాణ- కొల్లాపూర్

ఆశా వర్కర్లకు పిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ అన్నారు. సోమవారం ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వాల్ పోస్టర్లను విడుదల చేవారు. ఆ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర బస్సు యాత్ర ఈనెల 15 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా తిరుగుతూ ఆశాల సమస్యల పరిష్కారం కోసం ఆషాలను చైతన్యం చేస్తూ ఈ జాత రాష్ట్రంలో నలు మూలల తిరగడం జరుగుతుందన్నారు.

ఈ జాత ఈనెల 24న నాగర్ కర్నూల్ చేరుతుందన్నారు. జాతకు స్వాగతం పలుకుతూ ఆశ వర్కర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అశాలతో పని చేయించుకొని డబ్బులు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్,హర్యానా, మహారాష్ట్రలలో ఇస్తున్నట్లు ఫిక్స్ వెతనం 18000 ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశ వర్కర్లు పనిచేస్తున్నారు గత 30 సంవత్సరాల నుండి కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ గత 20 సంవత్సరాల నుండి ఆశలు ఎన్ హెచ్ ఎం స్కీముల్లో భాగంగా పనిచేస్తున్నారు. కరోనా లాంటి మహమ్మారి కాలంలోకూడా ముందు వరుసలో ఉండి ప్రజలకు సేవలు అందించారు. డబ్ల్యూహెచ్ఓ సంస్థ ఆశా వర్కర్లకు గ్లోబల్ హెల్త్ లీడర్స్ అవార్డును కూడా అందించింది. అయినా కూడా కేంద్ర ప్రభుత్వం ఆశాలను నేటికీ గుర్తించడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. లెప్రసి సర్వే డబ్బులను వెంటనే చెల్లించి, పనికి తగ్గ పారితోషకం కాకుండా కనీస వేతనాలు అమలు చేశామన్నారు. నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం దశరథం, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, శివ లీల, చెన్నమ్మ, ఓకుల, వెంకటమ్మ, శివ లీల, మమత, కొల్లాపూర్,పెంట్లవెల్లి, పెదకతపల్లి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: AT DEVARA KONDA

H.M.O.P. No. 3 OF 2024

BETWEEN:

Madani @ Eelishetty Yamuna, w/o Madani Karamchand, D/o. Elishetty Anjaiah, Age: 28years, Occ:House hold, R/o. Rainigudem Village of Chinthapally Mandal, Nalgonda District.

...Petitioner

AND

Madani Karamchand, S/o Allaji, Age: 31 years, Occ: Driver, R/o. Madhavanipalle, Amarabad Mandal, Nagarkurnool District.

....Respondent

To

Sir,

Take notice that the Petitioner had filed the above case seeking for dissolution of marriage by way of decree of divorce. The Hon'ble Court directed the Petitioner to take out publication to serve notice against therein the Respondent for appearance on 30-12-2024 at 10:30 am either in person or through counsel, duly instructed, who are interested to oppose or support the claim of the Petitioner else, the matter will be heard on merits and decided based on the material available on record.

(BY ORDER OF THE COURT)

K. VAMSHI KRISHNA
M.A., LL.B.
ADVOCATE,
H.No.1-402, Reddy colony Grampanchayath, Kattangur Road, Nalgonda Mandal & District.
Cell No.9652443567.

నవతెలంగాణ

4

నారాయణపేట

మంగళవారం | డిసెంబర్ 17, 2024 | www.navatelangana.com

ఆశావర్కర్లకు ..
కనీస వేతనం అమలు చేయాలి

- పులిమామిడి పీహెచ్‌సీ ఆశా యూనియన్ కార్యదర్శి సబెరా



నవ తెలంగాణ - ఊట్కూర్

ఆశాలకు ఉద్యోగ భద్రత , కనీస వేతనం అమలు చేయాలని పులిమామిడి పీహెచ్‌సీ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి సబెరా అన్నారు. సోమవారం మండలంలోని నిడుగుర్తి గ్రామంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15 నుంచి 31 వరకు జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరుతూ ఆశావర్కర్ల ఆధ్వర్యంలో బస్సు యాత్ర పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 22న ఉదయం 9 గంటలకు బస్సు జాతా నారాయణ పేటకు చేరుకుంటుందన్నారు . రాష్ట్ర బస్సు యాత్ర బృందంలో రాష్ట్ర అధ్యక్షురాలు పీ. జయలక్ష్మి, కార్యదర్శి ఆర్.నీలాదేవి, కోశాధికారి పీ.గంగమణి ఉపాధ్యక్షురాలు సాధన, సహయ కారదర్శి, ఎస్.పద్మ, సహయ కారదర్శి కె.సునీత, రాష్ట్ర నాయకురాలు ఎం.బాలమణి పాల్గొంటారని పేర్కొన్నారు. బస్సు యాత్రలో అధిక సంఖ్యలో ఆశాలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ పులిమామిడి పీహెచ్‌సీ కార్యదర్శి సబేర,ఆశా వర్కర్ మంజుల, రైతు సంఘం నాయకులు శంకర్ , వ్యవసాయ కూలీ సంఘం నాయకులు అంజప్ప , రాజు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలకు ..
నాణ్యమైన పత్తిని తీసుకురావాలి

- సీసీఐ అధికారి అవినాష్



నవ తెలంగాణ - ఊట్కూర్

నల్ల కాయ , కుంటి కాయ లేని నాణ్యమైన పత్తిని అలాగే కుల్ల పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని సీసీఐ అధికారి అవినాష్ సూచించారు. అక్టోబర్ నెల చివరి నుంచి నేటి వరకు తిప్రస్ పల్లి అప్పంపల్లి లింగంపల్లి దామరగిద్ద మండలంలోని గణేష్ కాటన్ మిల్ లో దాదాపు 5వేల మంది రైతుల నుంచి లక్ష క్వింటాల్ పత్తిని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 6:00 వరకు పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. పత్తిలో 8 శాతం నుంచి 12 శాతం లోపు వరకు తేమ శాతం ఉండాలని పేర్కొన్నారు. పత్తిని విక్రయించిన రైతుల ఖాతాలో నేరుగా డబ్బులు జమ అవుతున్నాయని అన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ - మక్తల్

మండలంలోని మంథన్‌గోడ్ గ్రామానికి చెందిన తోక చెన్నప్ప శనివారం రాత్రి 7 గంటలకు హైదరాబాదు గాంధీ ఆస్పత్రిలో మృతి చెందాడు. దీంతో వారి కుటుంబసభ్యులు తీవ్ర శోకంలో మునిగిపోయారు. తోక చెన్నప్పకు ఇద్దరు కుమార్తెలు, బాబులతో పాటు భార్య లక్ష్మీ ఉన్నారు. చెన్నప్ప అంత్యక్రియలకు ధర్మ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా కమిటీ తరపున రూ.9000లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు గువ్వల శివరాజ్ మాట్లాడుతూ మంతన్‌గోడు గ్రామంలో పేద వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీలు, పేద ఓసీలు మరణిస్తే వారి అంత్యక్రియలకు వాళ్ల కుటుంబానికి ధర్మ సమాజ్ పార్టీ తరపున ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నారాయణ పేట జిల్లా నాయకులు గువ్వల శివరాజ్ మహారాజ్, శ్యామ్ కుమార్ (పి.డి),లంబాడి ఆంజనేయులు మహారాజ్, మూర్తి మహారాజ్, దినేష్, పిల్లి కృష్ణ, చమకల్, నర్సింహులు, ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ



నవతెలంగాణ - మరికల్

కే.శే జగదీష్ గురుస్వామి దివ్య ఆశీస్సు లతో మరికల్ మండల కేంద్రంలో సోమవారం అయ్యప్ప మహా పడిపూజను అయ్యప్ప స్వాములు శరణుఘోషలతో పల్లకీ సేవ, కలిశచెంబు అయ్యప్ప స్వాములు, పేట తొలి ఆటల పాటలతో , భక్తి పాటలతో, ఊరేగింపుగా వీధుల గుండా అయ్యప్ప స్వాములు, పాత కురువ గేరీ భ్రమరాంబికా మల్లికార్జున దేవాలయం ఆవరణ వరకు ఊరేగించారు. హరి హరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో మొదట గణపతి పూజ, సుబ్రహ్మణ్యం స్వామి పూజ, శివపార్వతుల పూజ ,అనంతరం అయ్యప్ప స్వాములు శరణు ఘోషలతో. అయ్యప్పస్వామి వారికి నెయ అభిషేకం, చెందనాబిషేకం, పాలాభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గురుస్వాములు జిన్నారం శ్రీనివాస్ గురు స్వామి, అడ్వకేట్ అయ్యప్ప గురు స్వామి, జోగు చంద్రప్ప స్వామి, విజయ్ కుమార్ గురు స్వామి, దండు ఎల్లప్ప స్వామి, జోగు మణికంఠ గత స్వామి, పట్నం బీరప్ప స్వామి, కమలమ్మ స్వామి, దండు ఎర్రమ్మ స్వామి, లంబడి రవి స్వామి, రాఘవస్వామి, మధు స్వామి, ధన్వాడ, జిన్నారం, తీలేరు, లాల్ కోట, కనుమనూర్, వివిధ మండల, గ్రామాల, నుంచి అయ్యప్ప స్వాములు, పెద్ద సంఖ్యలో పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామియే శరణమయ్యప్ప, శరణం అయ్యప్ప అంటూ అభిషేక ప్రియనే శరణమయ్యప్ప, శరణ గోశాలతో మార్మోగింది. మణికంఠ స్వా ములు, కత్తి స్వాములు, గదా స్వాములు, నారికేలా పాములు, గంట స్వాములు, గురు స్వాములు, పడిపూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గోవర్ధన్, శెట్టి బసంతు, మాజీ ఎంపీటీసీలు గోపాల్, వార్డ్ మెంబర్ రామ కృష్ణారెడ్డి, నాగరాజ్, కర్లీ కృష్ణయ్య ,గొల్ల కృష్ణయ్య, ముకుంద రెడ్డి, కురువ కుల, పెద్దలు గౌడు పెద్ద లక్ష్మయ్య బొంబాయి అనుమంతు, జి రాఘవేందర్, జె మల్లయ్య, లంబడి రాములు, లంబాడి తిరుపతయ్య కృష్ణ చైతన్య రాచాల సాయికిరణ్, చిత్తనూరు ఆశప్ప,అఖిలపక్ష నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

గ్రూప్ - 2 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా కేంద్రంలో రెండో రోజు సోమవారం జరుగుతున్న గ్రూప్ 2 పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రానికి వెళ్లిన కలెక్టర్ రెండో రోజు పరీక్షకు ఎంతమంది అభ్యర్థులు హాజరయ్యారని అడిగారు. ఆదివారం నాటి పరీక్ష కంటే సోమవారం జరిగే పరీక్షకు చాలా మంది అభ్యర్థులు గైర్హాజర్ అయినట్లు అక్కడి అధికారులు కలెక్టర్ కు వివరించారు. సోమవారం కేవలం 41 శాతమే హాజరు ఉందని చెప్పారు. బయోమెట్రిక్ పూర్తి చేశారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ తరగతి గదులకు వెళ్లి పరీక్షా తీరును పరిశీలించారు. అభ్యర్థులకు అన్ని రకాల వసతులను కల్పించాలని అధికారులకు సూచించారు.

యువత క్రీడల్లో రాణించాలి : కలెక్టర్

- సీఎం కప్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించిన కలెక్టర్

నవతెలంగాణ - నారాయణ పేట

యువత క్రీడల్లో రాణించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో సోమవారం సీఎం కప్ 2024 జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను క్రీడా జ్యోతి, జెండా ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు. అంతకు ముందు వేదికపై సరస్వతీ మాత, ద్యాన్ చంద్ చిత్రపటాలకు కలెక్టర్ పూజలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేశారు. జిల్లాలోని 11 మండలాలతో పాటు 3 అర్బన్ జట్ల క్రీడాకారులు కలెక్టర్ కు గౌరవ వందనం (మార్చ్ ఫాస్ట్) చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మండల స్థాయి పోటీలలో గెలిచిన వారికి జిల్లా స్థాయిలో సోమవారం పోటీలు జరుగుతున్నాయని, ఇక్కడ గెలిస్తే రాష్ట్ర స్థాయికి వెళ్తారని తెలిపారు. సీఎం రేవం త్ రెడ్డి క్రీడలను, యువతను ఎంతో ప్రోత్స హిస్తున్నారని అన్నారు. క్రీడల పరంగా నారాయ ణపేట జిల్లాకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉంద న్నారు. రెజ్లింగ్ పోటీలలో జోనల్ స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడా కారులు జిల్లాలో ఉన్నారన్నారు. ఈ సీఎం కప్ ద్వారా ముందుకువచ్చిన క్రీడా కారులకు శిక్షణ ఇచ్చి ప్రోత్స హించడం జరుగు తుంద న్నారు. వాలీబాల్ పోటీలలో మొత్తం 14 జట్లు పాల్గొం టున్నాయని, మార్చ్ పాస్ట్ నిర్వహణతోనే క్రీడా కారులకు క్రమశిక్షణ ఉందనే విషయం తెలుస్తోందన్నారు. జిల్లాలో నాలుగు రోజులపాటు వివిధ క్రీడ లలో సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు జరుగు తాయని, పోటీలలో పాల్గొనే క్రీడా కారులకు తాగునీటి భోజన, ఇతర వసతులను కల్పించాలని నిర్వాహకులకు కలెక్టర్ సూచించారు.







ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు : ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి ఫిర్యాదులను ఎస్పీ యోగేష్ గౌతం స్వీకరించారు. మొత్తం ఏడు ఫిర్యాదులు వచ్చినట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించ వలసిందిగా సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐ, ఎస్ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సూచించారు. భూములకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. భూ ములకు సంబంధించి గొడవలు పెట్టుకో రాదని, అం దరూ సామరస్యంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలని కోరారు. అధికారులు బాధి తులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారాన్ని బాధితులకు తెలపాలని సూచించారు.



డయాలసిస్ సెంటర్ ఏర్పాటు ఏర్పాటు చేయాలని వినతి



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ పాటు ఆత్మకూరులోనూ డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి వినతిపత్రం అందిం చారు సోమవారం అసెంబ్లీ సమావేశాల సంద ర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కార్యాలయంలో దామోదర్ రాజనర్సింహను కలిసి మక్తల్ నియో జవర్గంలో డయాలసిస్ సెంటర్ లేకపోవడంతో నియోజకవర్గ ప్రజలు దాదాపు 100కు పైగా కిలోమీటర్లు ప్రయా ణించి డయాలసిస్ సేవలు పొందాల్సి వస్తుందని, ఇది డయాలసిస్ రోగులకు చాలా ఇబ్బందిగా మారిందని పేర్కొన్నారు. వెంటనే మక్తల్ ఆత్మకూరులలో డయాలసిస్ సెంటర్లను ప్రారంభించి, డయాలసిస్ రోగులకు ఉపశమనం కలిగించాలని విన్నవించారు. స్పందించిన వైద్యాలకు శాఖ మంత్రి వెంటనే అధికారులను పిలిపించే మక్తల్ నియోజకవర్గంలో డయాలసిస్ సెంటర్ల ఏర్పాటు కోసం కావాల్సిన చర్యలను త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. వీలైనంత త్వరగా డయాలసిస్ సెంటర్లు ప్రారంభిస్తామని మంత్రి భరోసా ఇచ్చారని ఈ సందర్భంగా తెలిపారు.

బోధనలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

- జీసీడీవో పద్మనాలిని,
ఎంఈఓ నిజముద్దీన్‌లు

నవతెలంగాణ - క్రిష్టా

విద్యార్థినులకు బోధనలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జీసీడీవో పద్మనాలిని, ఎంఈఓ నిజముద్దీన్‌లు సూచించారు. సోమవారం మండలంలోని హిందూపూర్ గ్రామ శివారులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యానిలయాన్ని వారు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సమగ్ర శిక్ష ఉద్యోగులు ధర్నాలో ఉన్నందున పాఠశాలలో నెల కొన్న సమస్యలు, భోజన వసతి పై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఏర్పా టు చేస్తున్న వంటలను, కూరగాయలను పరిశీలించి, పలు రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థినులకు బోధన విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండగా నాన్‌టీచింగ్ ఉపాధ్యాయులను ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు డిజిటల్ పాఠాలను బోధిస్తున్నట్లు తెలిపారు, సమగ్ర శిక్ష ఉద్యోగులు తిరగ పనిలో చేరేవరకు విద్యార్థినీయులకు బోధన విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పా టుతో కూడిన చర్యలను చేపట్టామని తెలి పారు, విద్యార్థినులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చాలన్నారు. సీజనల్ వ్యా ధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు.



రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ రుణమాఫీ చేయాలి

నవ తెలంగాణ - నారాయణపేట

రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ కాలేదని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా దామరిగిద్ద మండల కేంద్రంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు జోషి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చాలని అన్నారు. ముఖ్యంగా రైతులందరికీ రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని ఇప్పటికే అందరికీ రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఇంకా 40 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వెంటనే బేషరతుగా రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు. లేని ఎడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులతో ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు భీంషప్ప కనకప్ప తిప్పన మొగులప్ప దుర్గప్ప తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 2 పరీక్ష కేంద్రాలను ..
పరిశీలించిన డీఎస్పీ నల్లపు లింగయ్య



నవతెలంగాణ - నారాయణపేట

గ్రూప్ 2 పరీక్షలు సోమవారం రెండవ రోజు సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని పలు పరీక్ష కేంద్రాలను డీఎస్పీ నల్లపు లింగయ్య పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ (144) అమల్లో ఉన్నందున ఎవరు కూడా గుంపులు గుంపులుగా ఉండ రాదని, పరీక్షలు పూర్తయ్యే వరకు పేపర్స్ అన్ని స్ట్రాంగ్ రూమ్ చేరేవరకు పోలీసులు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి పోలీసులకు సూచించారు.

పల్లకీసేవ, చక్రస్నానంతో..
ముగిసిన అంజన్నస్వామి బ్రహ్మోత్సవాలు



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని బిజ్వార్ గ్రామంలో వెలసిన వ్యాసరాయాల మహర్షిచే ప్రతిష్ఠించిన పడమటి అంజన్న స్వామికి ఆదివారం రాత్రి ఆలయ ప్రధాన అర్చకులు నరసింహచారి జోషి, రవికుమార్ జోషి, వేణుగోపాల్ జోషి, నాగరాజ్ చారిలచే స్వామివారి పల్లకీసేవ, సోమవారం చక్రస్నానం చేసి బ్రహ్మోత్సవాలను ముగించారు. స్వామివారిని పల్లకీలో గర్భాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ భజన మండలిచే చెక్కభజనలు, కోలాటాలు,అడుగుల భజనలతో ఆలయ ప్రాంగణమంతా హనుమన్నామస్మరణ, రామ నామ జపంతో భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులతో పాటు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

రైతు భరోసా ఐదు ఎకరాలకే ఇవ్వాలి

- జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా

నవతెలంగాణ - నారాయణపేట



తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా భూమి ఉన్న ప్రతి రైతుకు కేవలం ఐదు ఎకరాలకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలని పేట జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్. నర్సింహా ప్రభు త్వాన్ని కోరారు. పింఛన్లు, రైతు భరోసా పథకాలను ఏ ప్రభుత్వం వచ్చిన కొనసాగించాలని అన్నారు. రెండు లక్షల పైన ఉన్న రుణమాఫీ పై అసెంబ్లీ సమావేశాలలో స్పష్టమైన తేదీ ప్రకటించి రైతులకు రుణమాఫీ చేయాలి విజ్ఞప్తి చేశారు. రైతు భరోసా మాత్రం సకాలంలో రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేయాలని కోరారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

5

జోగులాంబ-గద్వాల

మంగళవారం | డిసెంబర్ 17, 2024 | www.navatelangana.com

ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

- పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు
- ఎస్పీ టీ. శ్రీనివాసరావు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రెండు రోజుల పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలను జిల్లాలో 25 పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు తెలిపారు. రెండవ రోజు గ్రూప్-2 పరీక్షల సందర్భంగా జిల్లా ఎస్పీ గారు ఈ రోజు జిల్లా కేంద్రంలోని ఎంఎల్‌డీ కళాశాలను సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తద్వార రెండవ రోజు కూడా పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని అన్నారు. జిల్లా లోని 25 పరీక్ష కేంద్రాల్లో 8722 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా, మొదటి రోజు ఆదివారం రెండు సెషన్లలో పరీక్షకు 49.48 శాతం మంది హాజరయ్యారు, రెండవ రోజు సోమవారం రెండు సెషన్లలో 48.06 శాతంమంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. ఈ పరీక్ష సజావుగా సాగేందుకు అభ్యర్థులు చక్కగా సహకరించారని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్ష జరిగేలా చూసిన నోడల్ ఆఫీసర్, జిల్లా అదనపు ఎస్పీ, డీ.ఎస్.పీ, సీఐలు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ..

ఎర్రవల్లి విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ- ఇటిక్యాల

ఈ నెల 15న హైదరాబాద్‌లో కుంగ్ ఫూ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన నాల్గవ జాతీయ స్థాయి కుంగ్ - ఫూ, కరాటే పోటీలలో ఎర్రవల్లి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని బంగారు వెండి పథకాలు సాధించారని కుంగ్-ఫూ కరాటే మాస్టర్ విజయ్ తెలిపారు. బ్రౌన్ బెల్ట్ బాలికల స్పారింగ్ విభాగంలో నందిని, యక్షిత లు గోల్డ్ మెడల్ సాధించగా బాలుర బ్రౌన్ బెల్ట్ కతాస్ విభాగంలో జగదీష్ గోల్డ్ మెడల్ సాధించారని పేర్కొన్నారు. బాలుర స్పారింగ్ విభాగంలో బ్రౌన్ బెల్ట్ నుంచి గోకుల్ ,కార్తీక్, రాహుల్, హేమంత్, గోల్డ్ మెడల్ సాధించగా వేణుతేజ, తబ్రెజ్, భరత్ , జ్ఞానేశ్వర్, వెండి పతకాలు సాధించారని తెలిపారు. బాలికల కలర్ బెల్ట్ స్పారింగ్ విభాగంలో శరణ్య వెండి పథకం సాధించినట్లు పేర్కొన్నారు. బాలికల కథాస్ విభాగంలో మీనాక్షి వెండి పథకం సాధించగా బాలుర కటాస్ విభాగంలో దినేష్, ఓవైసీలు వెండి పతకాలు సాధించారన్నారు. బాలుర కలర్ బెల్ట్ కతస్ విభాగంలో లో వరుణ్ తేజా గోల్డ్ మెడల్ సాధించారని అన్నారు. కరాటే పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వాహకులు సీనియర్ మాస్టర్లు మెడల్స్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ విజయ్ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

పారదర్శకంగా సర్వే చేపట్టాలి

- ఇందిరమ్మ కమిటీ సభ్యులు



నవతెలంగాణ - ధరూర్

పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేపట్టాలని ఇందిరమ్మ కమిటీ మెంబర్లు అధికారులను కోరారు . సోమవారం కేటీదొడ్డి మండలకేంద్రంలో నిర్వహిస్తున్న సర్వే తీరును ఇందిరమ్మ కమిటీ మెంబర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజమైన లబ్ధిదారులను గుర్తించడమే ఈ సర్వే ఉద్దేశం అన్నారు. దరఖాస్తుదారుల నివాస ప్రాంతాలను సందర్శించి వారి ఆర్థిక పరిస్థితి నేరుగా అడిగి తెలుసుకున్నారు. సర్వేయర్లు ప్రభుత్వ నియమాలను పాటించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యన్న, కమిటీ మెంబర్లు ఆర్. ఉరుకుందు, యుగేంధర్‌గౌడ్, శకంతుల కొండన్న, వీరేష్, ఆర్.వీరన్న, సవిత, తదితరులు పాల్గొన్నారు.

సీఎంని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్సీకి లేదు

- యూత్‌కాంగ్రెస్ మండలవైస్ ప్రెసిడెంట్ పీ. వినోద్‌కుమార్

నవతెలంగాణ - మల్దకల్



అత్యంత ప్రజాదరణ కలిగిన సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు ప్రజాదరణ కోల్పోయిన టీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారికి లేదని యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ ఏ. వినోద్ కుమార్ అన్నారు. సోమవారం యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ పీ. వినోద్‌కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ మెప్పుకోసం సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరు కోమని హెచ్చరించారు. సీఎంకు అహంకారం ఎక్కువ అనుభవం తక్కువ అంటూ మధుసూదనాచారి చేసిన వ్యాఖ్యలను ఖండించారు.మధు సూదనాచారిని భూపాలపల్లి ప్రజలు ఎప్పుడో మర్చిపోయారని , తన ఉనికిని కాపాడుకోవడం కోసమే సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. సీఎంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుసూదనాచారి మరొకసారి నోరు జారితే చూస్తూ ఊరు కోమని హెచ్చరించారు.

భౌతిక కాయానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - గట్టు

మండలంలోని ఇందువాసి గ్రామానికి చెందిన నక్కీ హనుమక్క, సీరం తిమ్మప్ప అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు ఇరువురి స్వగృహాలకు వెళ్లి వారి భౌతికకాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు, బస్వారాజ్ గౌడ్, వీరేష్ గౌడ్, నూర్ పాషా, ఎస్. రాము, రాజు నాయుడు, దుల్లయ్య, నరేష్, నక్కి తిమ్మప్ప, సామెల్, మాల్యాబ్ నర్సాప్ప, నక్కి జమ్మన్న, నక్కి నర్సప్ప, మాల్యాబాద్ ఆంజనేయులు, గట్టు చిన్న తిమ్మప్ప, రాజు, కాణిపాపు నర్సింహులు, నక్కి గురూ లింగన్న పాల్గొన్నారు.



ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆది, సోమవారాల్లో రెండు రోజులపాటు నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం జరిగిందని, పరీక్షల నిర్వహణకు 25 పరీక్ష కేంద్రాల వద్ద అధికారులు 144 సెక్షన్‌లో పాటు అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 8722 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా, మొదటి రోజు ఆదివారం రెండు సెషన్లలో పరీక్షకు 49.48 శాతం మంది హాజరయ్యారు. ఇక రెండవ రోజు సోమవారం రెండు సెషన్లలో 48.06 శాతంమంది అభ్యర్థులు పరీక్షకు హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు.

క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి

- కలెక్టర్ బీ. ఎం. సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

క్రీడలు మనలో సంకల్పశక్తి, ఒడిదుడుకులను అధిగమించే సామర్థ్యాన్ని పెంచి, ఆత్మవిశ్వాసాన్ని మరింత బలపరుస్తాయని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సీఎం కప్ 2024 క్రీడా పోటీల్లో ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటా డుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ, పట్టణ క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలకు తీర్చి దిద్దాలన్న ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. క్రీడలు శారీరక ఆరోగ్యానికే కాకు ండా విద్యా వ్యక్తిత్వ వికాసానికి ముఖ్యమని, ఐ.ఎ.ఎస్, ఐపీ ఎస్ వంటి ఇంటర్వ్యూల్లో కూడా క్రీడలపై ప్రశ్నలు అడు గుతారని అన్నారు. క్రీడల ద్వారా టీం వర్క్, నాయకత్వం, సంకల్పశక్తి వంటి అనేక విలువలు నేర్చుకోవచ్చని, ఇవి ప్రొఫెషనల్ జీవితంలో మరింతగా ఉపయోగపడతాయని అన్నారు. వ్యక్తిగతంగా విజయం సాధించడం కంటే టీమ్‌గా కలిసి పని చేయడం చాలా ముఖ్యమని, ఇది ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పనితీరులో కూడా ప్రతిబింబిస్తుందని సూచించారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న పోటీ ప్రపంచంలో మానసిక ఒత్తిడీ అధికమవుతున్న నేపథ్యంలో క్రీడలు మన ఆలోచనా విధానాన్ని మెరుగుపరుస్తాయని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడా స్ఫూర్తి, సంకల్పశక్తి, ఒడిదుడుకులను ఎదుర్కొనే సామర్థ్యం క్రీడల ద్వారా పెరుగుతాయని, ఇవి మన జీవితంలో ఆత్మవి శ్వాసాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. గ్రామ, మం డల స్థాయిలో గెలిచి జిల్లా స్థాయికి ఎంతో కష్టపడి వచ్చిన క్రీడాకారులు, అదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో కూడా గెలిచి జిల్లాకు మంచి పేరు తీసుకోని రావాలని ఆకాంక్షించారు. క్రీడలు కేవలం వినోదం కాదుని ప్రతిభను మరింత ఎత్తుకు తీసుకెళ్లే వేదిక కావాలని, ఆ తర్వాత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ, క్రీడలు మనిషి జీవితంలో విజయాలను సాధించడానికి అనేక కీలకమైన నైపుణ్యాలను నేర్పించి, వాటి ద్వారా జీవితంలో ప్రతి సమ స్యను సమర్థంగా ఎదుర్కొనడంలో సహాయ పడతాయన్నారు. క్రీడలో ఓడిపోయినా, మళ్లీ లేచి విజ యం కోసం పోరాటం చేయడం నేర్చుకుంటామని అన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయికి, ఆపై దేశ స్థాయికి చేరుకోవాలన్నారు. ఒలింపిక్స్ వరకు చేరే లక్ష్యాన్ని 4 సంవత్సరాలలో సాధించేందుకు అందరూ కృషి చేయాలని అన్నారు. క్రమశిక్షణ, నిరంతర అభ్యాసం నైపుణ్యాలపై శ్రద్ధ పెడితే, విజయం సాధిస్తారని అన్నారు. గెలిచేవారు మాత్రమే కాదు, ఓడిపోయేవారు కూడా క్రీడలో గెలిచిన వారే, అందరినీ క్రీడలో భాగస్వాములుగా మార్చి జీవితంలో అద్భుతమైన విజయాలను సాధించాలని అన్నారు. జాతీయ స్థాయిలో రగ్బీ, షూటింగ్ బాల్ విజేతలను అభినందించి, వారికి సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం మండల స్థాయి కబడ్డీ,వాలీబాల్ ఫైనలిస్టులను, బాలురు, బాలికలను కలెక్టర్, ఎస్పీ వారి కృషిని ప్రశంసించి, ఫైనల్ మ్యాచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్,ఎస్పీ స్వయంగా వాలీ బాల్ ఆడారు. కార్యక్రమంలో జెడ్పీ సీ.ఈ.ఓ కాంతమ్మ, జిల్లా క్రీడాల అధికారిబీ.ఎస్ ఆనంద్, పీ.ఈ.టీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.



బస్సుజాతాను జయప్రదం చేయండి

- ఈ నెల 23న గద్వాల జిల్లా కేంద్రానికి బస్సుజాతా రాక
- జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, సునీత



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు నిర్ణయించి అమలు చేయాలని, 2025 ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 15వ తేదీ నుంచి 31వ తేదీ వరకు బస్సు జాతా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ సునీత తెలిపారు. సోమవారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయం వద్ద బస్సు జాతాకు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ఆశాలకు వేతనం పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచింది కానీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఆశాల సమస్యలు పరిష్కరించాలని మంత్రులకు ఎమ్మెల్యేలకు అనేకసార్లు వినతి పత్రాల ద్వారా విజ్ఞప్తులు చేసినా ఇప్పటికి నిరంతరం పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అందుకే ఆశా వర్కర్లను పోరాటానికి సంసిద్ధం చేయడం కోసం 2024 డిసెంబర్ 15వ తేదీ నుంచి 31వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బస్సు జాత నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 31న వేలాది మందితో హైదరాబాదులో ఇందిరాపార్కు వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. బస్సు జాత ఈనెల 23వ తేదీన ఉదయం 10 గంటలకు గద్వాల జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని జిల్లాలోని ఆశా వర్కర్లు అందరూ 23వ తేదీన జిల్లా కేంద్రానికి తరలివచ్చి బస్సు జాతాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ, సునీత, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కాంతమ్మ, లక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఫోటోలపై ఉన్న ధ్యాస ప్రోటోకాల్‌పై పట్టదా..?

- కాంగ్రెస్ పార్టీ నాయకులు



ధరూర్ : ఫోటోలపై ఉన్న ధ్యాస ప్రోటోకాల్‌పై ఉండ దా..? అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మ కూర్ లక్ష్మణ్, ఎంసీనందు, సీనియర్ నాయకులు మాల మహానాడు శ్రీనివాసులు అన్నారు. సోమ వారం గద్వాల పట్టణంలోని రెండవ వార్డులోని బసవన్న చౌరస్తా అని నామకరణం చేసి ప్రారంభిం చారు. ఈ విషయంపై స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి వారు మా ట్లాడుతూ బసవన్న చౌరస్తా ప్రారంభ శిలాఫలకం పై స్థానిక నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర పార్లమెంట్ అధ్యక్షులు మల్లు రవి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లా ఇన్‌చార్జ్ దామోదర రాజనరసింహ పేర్లు , మ్మెల్సీల పేర్లు లేకుండా ఏర్పాటు చూస్తుంటే గద్వాల ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయ కులా.. లేక బీఆర్ఎస్‌లోనే కొన్నాసా గుతున్నారని గద్వాల ప్రజలకు అనుమానం వస్తుం దోదని అన్నారు. గద్వాల తాలూకా ఎమ్మెల్యే పరో క్షంగా దళితులను అవమానం చేస్తున్నారన్నడనికి ఈ సంఘటననే నిదర్శనం అన్నారు. పార్టీలు ఏవైనా ప్రోటోకాల్ పాటించడం నేర్చుకుంటే మంచిదని సూచించారు. గద్వాల ఎమ్మెల్యే ఎంపీ, ఇన్‌చార్జీ మంత్రి, ఎమ్మెల్సీలకు గద్వాల తాలూకా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలకు క్షమాపణ చెప్పి అట్టి శిలాఫలకాని తొలగించి ప్రోటోకాల్‌తో కూడిన శిలాఫలకం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మీకు ఈ ఫోటోలపై అంత మోజు ఉంటే మీ ఇంట్లో పెట్టుకోవాలని, అంతేగాని ప్రభుత్వ స్థలాలలో నిర్మించే శిలాఫలకలపై ప్రజా ప్రతినిధులను అవమా నపరచడం అవివేకం అన్నారు. వెంటనే ప్రస్తుతం ఏర్పాటు చేసిన శిలాఫలకం తొలగించి ప్రోటోకాల్ ప్రకారం శిలాఫలకం ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో గద్వాల దళిత సంఘాల ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధమని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు 2వ వార్డ్ ఇన్‌చార్జీ బంగీ నవీన్, అనంతపురం రాముడు, బీరెల్లీ జయన్న, అనిల్, రాజశేఖర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

సత్వరమే సమస్యను పరిష్కరించాలి

- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పదిరోజులుగా బార్ అసోసియేషన్ నాయ కత్వంలో కోర్టు విధులు బహిష్కరించి గద్వాల న్యాయ వాదులు చేస్తున్న నూతన కోర్టు భవనాల స్థల మార్పిడీ డిమాండ్ న్యాయమైనదేనని, సమస్యను సత్వ రమే పరిష్కరించాలని ప్రజా సంఘాల నాయ కులు డిమాండ్ చేశారు. నూతన కోర్టు భవనాలు గద్వాల పట్టణానికి సుదూరంగా, కక్షిదారులకూ, ప్రజలకూ అందుబాటులో లేకుండా, ఏమాత్రం సౌకర్యం లేని పుడూరు శివారు, అనంతపురం గ్రామ గుట్టల వెనుక నిర్మించాలను కోవడం అత్యంత అవి వేకం అని, కక్షిదారులకూ, ప్రజలకూ సౌకర్యవం తమై, అనుకూలతలతో ఉండే స్థలంలోనే నూతన కోర్టు భవన సముదాయాలు నిర్మించాలని తెలం గాణా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం గద్వాల జిల్లా శాఖ డిమాండ్ చేసింది. గద్వాలకు సుదూరంగా కోర్టు భవంతులు నిర్మించాలనే ఆశాస్త్రీయ ఉత్తర్వులు రద్దుచేయాలని బార్ ఏకగ్రీవ నిర్ణయంలో భాగంగా న్యాయవాదులు పదిరోజులపైగా కోర్టువిధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్నా ప్రజా ప్రతి నిధులూ, ప్రభుత్వమూ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించకపోవడం బాధాకరమనీ, గద్వాల జిల్లా ప్రజల, కోర్టుకు వచ్చే కాక్షిదారుల ప్రయోజనార్థమై పూడూరు శివారు ఉత్తర్వులు రద్దు చేసి కాక్షిదారులుగా కోర్టుకు పదిరోజులుగా వ్యయప్రా యా సాలతో వచ్చి మళ్ళి పోతున్న గ్రామీణ జన పరి స్థిని గమనం లోకి తీసుకుని, నావాదననే గెలవాలనే ఇగోలకు పోయి నూతన కోర్టు భవనాలు పట్టణానికి సమీపంలో జరగాలని చేస్తున్న డిమాండుకు ఆటం కాలు సృష్టిస్తున్న శక్తులను దూరం చేసి కాల యాప నకు తావులేకుండా సమస్య సత్వర పరిష్కారంలో భాగస్వాములు కావాలని ప్రజాప్రతినిధులకూ, ప్రభుత్వ అధికారులకూ బాధ్యత గల న్యాయ వాదు లకూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ. ఇక్బాల్ పాషా, గద్వాల జిల్లా పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. ఏలీయా, జిల్లా కార్యదర్శి ఎండీ. దస్తగిరి, కార్యవర్గ సభ్యుడు ప్రకాష్ విజ్ఞప్తి చేశారు.



మధ్యాహ్నా భోజనం పరిశీలన



నవతెలంగాణ - ధరూర్

మండలంలోని జాంపల్లి గ్రామంలో మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర బాబు సోమవారం పాఠశాల ప్రార్థనకు హాజరయ్యారు. అక్కడి రికార్డులను పరిశీలించి పిల్లల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధరూర్‌లో మధ్యాహ్న భోజనం, కోడి గుడ్లను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం సమయంలో మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పిల్లలతో పాటు మండల విద్యాధికారి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో .. ఉద్యమాలను ఆపలేరు : పీడీఎస్‌యూ



నవతెలంగాణ - గట్టు

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని పీడీఎస్‌యూ నాయకులు హెచ్చరించారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే నోటిఫికేషన్ భర్తీ చేయాలని, రాష్ట్రంలో విచ్చలవిడిగా రగులుతున్న గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాలను అరికట్టాలని, ప్రభుత్వ రంగ వైద్య ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రిలో దోపిడీని నియంత్రించాలని శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో చర్చ జరిపి తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు హలీం పాష ను అక్రమంగా అరెస్టు చేసి గట్టు పోలీస్ స్టేషన్‌కు తరలించడం తగదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

యువత క్రీడలో రాణించాలి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.ఆర్.విజయ్ కుమార్
- డీపీఎల్ సీజన్ - 3 క్రికెట్ టోర్నీని పారంభం



నవతెలంగాణ - ధరూర్

యువత క్రీడలో రాణించాలని కాంగ్రెస్ నాయకులు డీ.ఆర్.విజయ్ కుమార్ ఆకాంక్షించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గద్వాల్ నియోజకవర్గంలోని ధరూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డీపీఎల్ సీజన్ -3 క్రికెట్ టోర్నమెంట్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు డీఆర్ విజయ్ కుమార్ సోమవారం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని, గ్రామీణ స్థాయి నుంచి జాతీయస్థాయిలో రాణించేందుకు ప్రయత్నం చేయాలని క్రీడాకారులకు సూచించారు. అదేవిధంగా క్రికెట్‌తో పాటు ఇతర రంగాలో కూడా రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. క్రీడాకారులకు ఎల్లవేళల నా వంతు సహకారం ఉంటుందని అ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీ ఆర్. శ్రీహర్ష, టీమ్‌ల యజమానులు, డీ.రాజ, సురేష్, షాకీర్ నాషద్, రవి, గణేష్,రాజు, రవి, నాగరాజు, రవి, అబ్రాహం, సంజీవ్, రాములు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

